ధరలు తగ్గించాలని సిపిఎం ఆందోళన

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

పెంచిన గ్యాస్, విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని, నిత్యావసరాల ధరలను నియంత్రించాలని, స్మార్ట్ మీటర్లను బిగించవద్దని సిపిఎం ఆధ్వర్యాన శనివారం ఆగిరిపల్లిలో ఆందోళన నిర్వహించారు. తొలుత గ్రామ వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రధాన సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు, షేక్ జహంగీర్ భాషా, ఎన్.ఊశక్కయ్య, కె.వీరాస్వామి, బి.కోటయ్య, సత్యనారాయణ, కోటిలింగం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలు

సచివాలయ ఉద్యోగుల

అవస్థలకు అంతే లేదా..!

సర్వేల పేరుతో నరకం

తొమ్మిది నెలల పాలనలో పది వరకూ సర్వేలు

ఎంపిడిఒల ఒత్తిడి తట్టుకోలేకపోతున్న ఉద్యోగులు

రేషలైజేషన్ పేరుతో సచివాలయాల్లో ఉద్యోగుల కుదింపు

మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన, ఉద్యోగుల సంఖ్య

ఎ, బి కేటగిరి సచివాలయాల్లో మహిళా పోలీసుల పోస్టుకు ఎసరు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. గత ప్రభుత్వం వాలంటీర్లతో చేయించిన సర్వేలను, పనులను ఇప్పుడు సచివాలయ ఉద్యోగులతో చేయిస్తూ నరకం చూపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వేల టార్గెట్లతో ఎంపిడిఒలు తెస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక సచివాలయాల ఉద్యోగులు పడుతున్న అవస్థలు రోజురోజుకీ వర్ణనాతీతంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లో దాదాపు పది వరకూ సర్వేలు చేయించిన పరిస్థితి ఉంది. ఒక సర్వే పూర్తికాకుండా, మరో సర్వే అప్పగిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పదేపదే ఇళ్లకు వెళ్లడంతో ఒకసారి రావొచ్చుకదా.. అన్నిసార్లు ఎందుకు వస్తున్నారంటూ ఉద్యోగులపై జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో 2019 అక్టోబర్ రెండో తేదీన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రారంభమైంది. రెండు వేల మందికి ఒక సచివాలయం చొప్పున ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతి సచివాలయంలోనూ డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ సెక్రటరీ, మహిళా పోలీస్, ఎఎన్ఎం, సర్వేయర్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్ ఇలా 11 శాఖలకు చెందిన ఉద్యోగులు ఉండేలా ముందుకు సాగింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 938 వరకూ గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. దాదాపు 8,468 మంది వరకూ ఉద్యోగులు పని చేస్తున్నారు. గత ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులతోపాటు వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది. సర్వేలు చేయడం, పింఛన్ల పంపిణీ వంటివి వాలంటీర్లు చేసేవారు. ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన వ్యవహారం సచివాలయ ఉద్యోగులు చూసేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థను తీసేసింది. ఇప్పుడు మొత్తం పనులన్నింటినీ సచివాలయ ఉద్యోగులకే అప్పగిస్తున్నారు. పది నెలల పాలనలో హౌస్‌హోల్డ్ సర్వే, పి-4 సర్వే, ఇకెవైసి, వర్క్ ఫ్రమ్ హోం, నాన్ రెసిడెన్షియల్ ఎపి సర్వే, పిఎసిఎస్ సర్వే, చేతి వృత్తిదారులకు సంబంధించిన సర్వే, మిస్సింగ్ సిటిజెన్ సర్వే, పిల్లల ఆధార్‌కు సంబంధించిన వంటి అనేక సర్వేలు, పనులతో ఉద్యోగులపై తీవ్రమైన ఒత్తిడిని పెడుతోంది. ఒకే ఇంటికి పదేపదే సర్వేలకు వెళ్లాల్సి వస్తోంది. దీనిపై జనం నుంచి సైతం వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సర్వేలు సకాలంలో పూర్తి చేయకపోతే మెమోలు ఇస్తామని, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామంటూ ఎంపిడిఒలు చేసే ఒత్తిడి మరింత తీవ్రస్థాయికి చేరింది. దీంతో తమ పరిస్థితి ఏమిటనే బెంగ సచివాలయ ఉద్యోగులను వెంటాడుతోంది.

రేషన్‌లైజేషన్‌తో మరింత పనిభారం..

మహిళా పోలీసుల పరిస్థితి అగమ్యగోచరం

ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ, ఉద్యోగులకు సంబంధించిన రేషనలైజేషన్‌ను ప్రారంభించింది. సచివాలయాలను మూడు కేటగిరీలుగా విభజించింది. 2,500 జనాభాలోపు ఉన్న సచివాయాలను 'ఎ' కేటగిరీలో, 2,500 నుంచి 3,500 జనాభా ఉన్న వాటిని 'బి' కేటగిరీలో, 3,500 జనాభా పైన ఉంటే 'సి' కేటగిరీలో పెట్టింది. ఉద్యోగులను రెండు రకాలుగా విభజించింది. మల్టీపర్పస్ ఉద్యోగులుగా పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసులు ఉన్నారు. టెక్నికల్ ఉద్యోగులుగా విఆర్ఒ, ఎఎన్ఎం, సర్వేయర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్, హార్టీకల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు, లైన్‌మెన్‌లు ఉన్నారు. 'ఎ' కేటగిరీలో సచివాలయాలకు కేటాయించిన ఆరుగురు ఉద్యోగుల్లో పంచాయతీ సెక్రటరీ లేక డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ లేక మహిళా పోలీస్‌తోపాటు మరో నలుగురు టెక్నికల్ ఉద్యోగులు ఉంటారు. 'బి' కేటగిరీలో పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ లేక మహిళా పోలీస్‌తోపాటు మరో నలుగురు టెక్నికల్ ఉద్యోగులు ఉంటారు. 'సి' కేటగిరి సచివాలయాల్లో పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్‌తోపాటు మరో నలుగురు టెక్నికల్ ఉద్యోగులు ఉంటారు. 'ఎ', 'బి' కేటగిరీల్లో వెల్ఫేర్ సెక్రటరీ లేకపోతేనే మహిళా పోలీసులు ఉంటారు. దీంతో ఇప్పుడు ఆయా సచివాలయాల్లో ఉన్న మహిళా పోలీస్ ఉద్యోగులను ఎక్కడకు పంపిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సరాసరిన ప్రతి మండలంలో 12 నుంచి 20 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో నాలుగు నుంచి ఐదు వరకూ 3,500కు పైగా జనాభా ఉన్న 'సి' గ్రేడ్ సచివాలయాలుగా ఉన్నాయి. మిగిలిన చోట్ల పని చేస్తున్న మహిళా పోలీసులను ఏం చేస్తారో ప్రభుత్వం ఇంకా చెప్పకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. సచివాలయాల్లో ఉద్యోగుల సంఖ్యను కుదించడంతో సర్వేలు, పింఛన్ల పంపిణీ వంటి పనిభారం మరింత పెరగనుంది. దీంతో సచివాలయ ఉద్యోగుల్లో తీవ్ర టెన్షన్ నెలకొంది.

ఇంటర్‌లో బాలికలదే పైచేయి

రాష్ట్రంలో తొమ్మిదో స్థానం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జిల్లాలో బాలికలే అత్యధిక ఉత్తీర్ణతా శాతం సాధించారు. బాలురు 69 శాతం ఉత్తీర్ణత సాధించగా, 79 శాతం ఉత్తీర్ణతతో బాలికలు ముందంజలో ఉన్నారు. జిల్లాలో మొత్తం 30,671 మంది పరీక్షకు హాజరవ్వగా 23,524 మంది ఉత్తీర్ణత సాధించారు. 77 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొదటి సంవత్సరం సాధారణ విద్యార్థులు 17,168 మంది హాజరవ్వగా 70.43 శాతంతో 12,092 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 13,503 మంది హాజరవ్వగా 84.66 శాతంతో 11,432 మంది ఉత్తీర్ణత సాధించారు. వృత్తి విద్యా విభాగంలో మొదటి సంవత్సరం 66 శాతం, ద్వితీయ సంవత్సరం 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక రాష్ట్రస్థాయిలో చూస్తే ఏలూరు జిల్లా మొదటి సంవత్సరం 71 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 10వ స్థానం, ద్వితీయ సంవత్సరం 86 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో తొమ్మిదో స్థానం సాధించింది. గత నాలుగు సంవత్సరాల ఫలితాలతో పోలిస్తే 2022వ సంవత్సరంలో 57.52 శాతం, 2023వ సంవత్సరంలో 65.81 శాతం, 2024వ సంవత్సరంలో 74.80 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ సంవత్సరం సుమారు రెండు శాతం పెరిగి 76.70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక బాల బాలికల ఫలితాలు చూస్తే సాధారణ విభాగంలో మొదటి సంవత్సరంలో బాలురు 64 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు మొదటి సంవత్సరం 76 శాతం, ద్వితీయ సంవత్సరం 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే వృత్తి విద్య విభాగంలో బాలురు మొదటి సంవత్సరం 52 శాతం, ద్వితీయ సంవత్సరం 66 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు మొదటి సంవత్సరం 75 శాతం, ద్వితీయ సంవత్సరం 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. యాజమాన్యాల పరిధిలో చూస్తే జిల్లాలో 92.74 శాతంతో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో ఉండగా 79.31 శాతం ఉత్తీర్ణతతో ప్రయివేట్ కాలేజీలు ద్వితీయస్థానంలోనూ, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు 72.34 శాతంతో తృతీయ స్థానంలోనూ నిలిచారు. 43.62 శాతం ఉత్తీర్ణతతో చివరిస్థానంలో హైస్కూల్ ప్లస్ విద్యార్థులు నిలిచారు.

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల జంగారెడ్డిగూడెం విద్యార్థి ఆర్.ఇందుశ్రీ బైపిసిలో వెయ్యి మార్కులకుగాను 973 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానం సాధించగా, పెదపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎం.శశిప్రియ ఎంపిసిలో వెయ్యి మార్కులకుగాను 972 మార్కులు సాధించి ద్వితీయ స్థానం పొందింది. అలాగే పెదపాడు జూనియర్ కళాశాల విద్యార్థి డి.ఇందుశ్రీ 972 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించింది. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూజివీడు విద్యార్థి టి.స్వర్ణ బైపిసిలో 440 మార్కులకుగాను 433 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో ఉండగా నూజివీడు ప్రభుత్వ కళాశాల విద్యార్థి పివి.నాగలక్ష్మి ఎంపిసిలో 470 మార్కులకుగాను 454 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి డి.ముత్తయ్య ఎంపిసిలో 450 మార్కులు సాధించి తృతీయ స్థానంలోనూ నిలిచారు. మొత్తం మీద ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా బాలికలే పైచేయి సాధించడం విశేషం.

గోనె సంచుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేదు

జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు

ధాన్యం కొనుగోలులో రైతులు ఉపయోగించే గోనె సంచులు నాణ్యంగా ఉండాలని, ఈ విషయంలో ఎటువంటి రాజీ లేదని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం స్థానిక గౌతమి సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, వ్యవసాయ, సివిల్ సప్లయిస్, రవాణా, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో 2024-25 రబీ పంటకు సంబంధించి ధాన్యం సేకరణ ఈ నెల రెండో తేదీ నుంచి ప్రారంభమైందని, ధాన్యం సేకరణ లక్ష్యం రెండు లక్షల మెట్రిక్ టన్నులుగా పెంచడమైందన్నారు. రబీ ధాన్యం సేకరణకు సుమారు 55 లక్షల గోనె సంచులు అవసరం ఉంటుందన్నారు. గోనె సంచులు కూడా రైతులకు అందజేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. నిర్దేశించిన రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న గోనె సంచుల వివరాలు అందించాలన్నారు. ఎక్కడైనా బాగా లేని గోనె సంచులు తిరస్కరించినప్పుడు సంబంధిత వివరాలు తమకు సమర్పించాలన్నారు. ధాన్యం రవాణాకు సంబంధించి వాహనాల రిజిస్ట్రేషన్ రెండింతలు వేగవంతం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహాలున్నా జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910)నకు కాల్ చేయవచ్చునని తెలిపారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డిఎస్ఒ ప్రతాపరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్‌భాషా, డి.శ్రీనివాస్, రైస్‌మిల్లర్లు, వ్యవసాయ, సివిల్ సప్లయిస్, రవాణా, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించాలి

బుట్టాయగూడెంలో కెవిపిఎస్, కాంగ్రెస్, ప్రజాసంఘాల నిరసన

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెంలో మూసివేసిన ఎస్‌సి బాలికల వసతిగృహాన్ని పున:ప్రారంభించాలని కెవిపిఎస్, కాంగ్రెస్, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుట్టాయిగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, కాంగ్రెస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మండలంలోని హెడ్ క్వార్టర్‌లో ఎస్‌సి బాలికల హాస్టల్ 15 ఏళ్లుగా మూత పడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో బుట్టాయగూడెం, రెడ్డి గణపవరం, దొరమామిడి, ముప్పునవారిగూడెం, అచ్చయ్యపాలెం, కొమ్ముగూడెం, కెఆర్.పురం, మర్లగూడెం, తదితర గ్రామాల్లో ఎస్‌సిలు నివసిస్తున్నారన్నారు. అంతేకాకుండా పోలవరం నియోజకవర్గంలో జీలుగుమిల్లి ఇతర మండలాల్లో ఎస్‌సి బాలికల వసతి గృహం లేదన్నారు. బుట్టాయగూడెంలో ఉండే హాస్టల్‌ను మూసివేశారన్నారు. ఇప్పటికైనా ఎస్‌సిల చదువులకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి బుట్టాయగూడెంలో హాస్టల్‌ను పున:ప్రారంభించాలని ఎస్‌సిలు కోరుతున్నారన్నారు. ఆడపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి బుట్టాయిగూడెంలో గత 15 ఏళ్లుగా మూతబడిన ఎస్‌సి బాలికల హాస్టల్‌ను పున:ప్రారంభించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్‌కు గతంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రితో మాట్లాడి బుట్టాయగూడెంలో హాస్టల్ ప్రారంభించేలా కృషి చేయాలన్నారు. హాస్టల్ మూసివేయడం వల్ల హైస్కూల్‌లో పిల్లలు తక్కువ అయిపోయారన్నారు. హైస్కూల్ సంఖ్య పెరగాలంటే బాలికల హాస్టల్‌ను వెంటనే పున:ప్రారంభించాలని, రెసిడెన్షియల్ స్కూలులో ఎస్‌సి బాలుర హాస్టల్‌లో ఎస్‌సి రిజర్వేషన్ కోట పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.కుటుంబరావు, మైనార్టీ సెల్ నాయకులు ఏసుపాదం, కెవిపిఎస్ నాయకులు టి.రాజు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎన్.శ్యామ్, ఎన్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్, కాంగ్రెస్, ప్రజాసంఘాల నేతలు

ఘనంగా ప్రపంచ మానవ అంతరిక్ష యాత్ర

ప్రజాశక్తి - దెందులూరు

దెందులూరు బిఆర్‌డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ప్రపంచ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని పి.అనూష మాట్లాడుతూ ప్రతి ఏడాది అంతరిక్షంలోకి మొట్టమొదటిసారిగా మనిషి ప్రయాణానికి గుర్తుగా జరుపుకుంటారన్నారు. 1961లో సోవియట్ మగామి యూరిగ గారిన్ ఏప్రిల్ 12న అంతరిక్షంలోకి వెళ్లి చరిత్ర సృష్టించారన్నారు. అదేవిధంగా విక్రమ్ సారాభాయ్ భారత అంతరిక్ష పితామహుడన్నారు. భారతదేశం అంతరిక్ష పరిశోధనలో గణనీయ పురోగతి సాధించింది. అంతరిక్ష శాస్త్ర ప్రాముఖ్యం, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో సాంకేతికత పాత్ర తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమనానరు. గగారిన్ 108ని పాటు అంతరిక్ష నౌకలో భూమి చుట్టూ పరిభ్రమించిన రోజునే మనం మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం అంటామన్నారు. విద్యార్థులు అంతరిక్ష చిత్రపటాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడిన కుంజా బుజ్జి

సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పేదలు, కష్టజీవులు, శ్రామికుల కోసం పాటుపడిన నాయకులు కుంజా బుజ్జి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఆదివాసీ విజ్ఞాన కేంద్రం భవనంలో సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.రవి మాట్లాడుతూ కుంజా బుజ్జి చివరి వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారన్నారు. 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం అమలు కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. గిరిజనుల పక్షాన పోరాడారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత సమస్యలు, జిఒ-3 అంశాలపై అనేక ఉద్యమ పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, మానుకొండ జీవరత్నం, కారం భాస్కర్‌రావు, పి.నాగేశ్వరరావు, పూనం శేఖర్, చంద్రు బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుజ్జి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

సెల్ మాట్లాడొద్దన్నారని..

బి.ఫార్మశీ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - చాట్రాయి

మండల కేంద్రమైన చాట్రాయిలో బి.ఫార్మశీ విద్యార్థిని మరీదు ప్రవళ్లిక (20) శనివారం ఉదయం తన ఇంటిలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. చాట్రాయి ఎస్ఐ డి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఎక్కువగా సెల్‌ఫోన్ చూడటం ఎందుకని, ఫోన్ వదిలేసి బాగా చదువుకోవాలని శుక్రవారం రాత్రి ప్రవళ్లిను ఆమె తల్లిదండ్రులు శ్రీను, జ్యోతి మందలించారు. శనివారం ఉదయం తల్లిదండ్రులు యథావిధిగా ఉపాధి పనికి వెళ్లగా, సోదరుడు సెంటర్‌కు పని మీద వెళ్లాడు. కొద్దిసేపటికే సోదరుడు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటిలో వాసానికి ప్రవళ్లిక చున్నీతో ఉరి వేసుకుని కన్పించింది. దీంతో సోదరుడు ఇచ్చిన సమాచారంతో తల్లిదండ్రులు హుటాహుటీన ఇంటికి చేరుకున్నారు. అప్పటికే ప్రవళ్లిక మృతి చెందింది. పోలీసులు రంగప్రవేశం చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒక్కగానొక్క కుమార్తె మృతితో ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు స్థానికులను కలిచివేసింది.

16న మెగా జాబ్ మేళా

చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఒక అరుదైన ఉద్యోగ అవకాశాన్ని అందించేందుకు చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 16వ తేదీ బుధవారం ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో 15కి పైగా జాతీయ, బహుళ జాతీయ సంస్థలు పాల్గొననున్నాయని తెలిపారు.

గుబులు.. దిగులు..!

ఓపక్క ఎండల తీవ్రత పెరిగింది. దానికితోడు అధిక వేడి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ క్రమంలోనే పాలకుల విధానాలు వాతావరణ వేడిని మించి జనంలో గుబులు రేపుతున్నాయి. ఓపక్క అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుందుడుకు విధానాలతో జిల్లాలోని ఆక్వా రంగంపై పిడుగుపడినట్లయ్యింది. ఇక మేమేమీ తీసిపోలేదన్నట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధర రూ.50 పెంచుతూ వంటింట్లో మంట పెట్టింది.

పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో వాతావరణ మార్పులు జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. ఈ వేసవిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మే నెల ఎండలను తలపించేలా మార్చి నెలలోనే సూరీడు సుర్రుమన్పించాడు. ప్రస్తుతం ఎండలు, దానికి తోడు అధిక వేడి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓపక్కన పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ నమోదవుతున్నాయి. ఉక్కబోతతో జనం విలవిల్లాడుతున్నారు. అదే సమయంలో సాయంత్రం వేళల్లో వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుని గాలి, వాన బీభత్సం సృష్టిస్తున్నాయి. వాతావరణం చల్లబడిందని ఆనందించేలోపు గాలి దుమారం వల్ల పంట, ఆస్తి నష్టం సంభవిస్తుండటంతో ఇదేమి వాతావరణమో అని జనం తలలు పట్టుకుంటున్నారు.

ఇక అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావం మన జిల్లాలోని ఆక్వా ఉత్తత్తులపై పడింది. ట్రంప్ ప్రకటన వెలువడగానే ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిదారులు రొయ్య ధర తగ్గించేశారు. ఒక్కో కౌంట్‌కు రూ.20 నుంచి రూ.40 వరకూ తగ్గించేయడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రభుత్వం జోక్యం చేసుకున్నా పెట్టుబడులు రావాలంటే నిర్ణయించాల్సిన ధర కంటే రూ.20 తక్కువే ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులు నష్టపోక తప్పని పరిస్థితి. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా వామపక్షాలు ప్రధానంగా సిపిఎం ఏదైనా ఆందోళన చేసినప్పుడు అమెరికా వాడి గురించి మనకెందుకు అంటూ వామపక్షవాదులతో వాదించిన

పలువురు ఇప్పుడు అమెరికా తీరును ఖండిస్తూ ఆక్వా సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం రంగంలోకి దిగి పోరాడాల్సిందేనని అంటుండటం గమనార్హం. ఇక అదే సందర్భంలో రొయ్య రైతులు క్రాప్ హాలిడేకు సిద్ధం కావడం చర్చనీయాంశమైంది. వాస్తవానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలకు ముందే ఫీడ్, సీడ్ ధరలు విపరీతంగా పెంచేశారని, ముడిసరుకుల ధరలు దిగొచ్చినా ఫీడ్ ధరలు ఎందుకు తగ్గించడం లేదని ఆక్వా రైతులు ప్రశ్నిస్తున్నారు. వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు కూడా. ఆ సమస్య పరిష్కారం కాకముందే గోరుచుట్టుపై రోకలిపోటులా ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావం ఆక్వా రైతులపై పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అటు అమెరికా సుంకాలు, ఇటు ఫీడ్, సీడ్ ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోకపోతే రొయ్య రైతులు క్రాప్‌హాలిడే పాటించడం తథ్యమని స్పష్టమవుతోంది. మరి ప్రభుత్వం స్పందించి రొయ్య రైతుల్లో నెలకొన్న గుబులు, దిగులును పోగొట్టేలా చర్యలు తీసుకుంటుందో, లేదో వేచిచూడాలి.

ఎక్కడో ఉన్న అమెరికా పాలకులకు తామేమీ తీసిపోమన్నట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గృహావసరాల గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచడం గమనార్హం. దీంతో ప్రతియేటా జిల్లాలో గ్యాస్ వినియోగదారులపై కనీసంగా రూ.32 కోట్లు భారం పడుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక కరెంటు ఛార్జీల గురించి చెప్పుకోనవసరం లేదు. ఈ క్రమంలో గ్యాస్ ధర పెంపుపై మహిళల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క పెట్రోలు, డీజిల్ ధరలపై కేంద్రం రూ.2 ఎక్సైజ్ సుంకం పెంచింది. ఇది వినియోగ దారులపై పడదు, ఆయిల్ కంపెనీలే భరిస్తాయని చెప్పడం జనాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంత వంచిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే కేంద్రం ఆ ఎక్సైజ్ సుంకం పెంచకపోతే ఆయిల్ కంపెనీలు లీటర్‌కు రూ.2 చొప్పున పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలి. అయితే దానికి భిన్నంగా ప్రజలు లబ్ధి పొందకుండా కేంద్రం తన ఆదాయాన్ని పెంచుకోవడం అంటే ఆ రూ.2 భారాన్ని ప్రజలపై మోపిన ట్లేనని పేద, మధ్యతరగతి ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా వాతావరణంతోపాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధర పెంపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావంతో జిల్లావాసుల్లో గుబులు, దిగులు నెలకొందని చెప్పక తప్పదు.

-విఎస్ఎస్‌వి.ప్రసాద్

నూజివీడు ఆర్‌జియుకెటిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటి నూజివీడులో క్యాంపస్ మెయింటెనెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఐదు వేలకు పైగా రోబోటిక్ ఆపరేషన్స్, 750కి పైగా మెదడు ఆపరేషన్స్, వెయ్యికి పైగా లేసర్ ఆపరేషన్స్ చేసిన శ్రీకర హాస్పటల్ విజయవాడ వారు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె, లివర్, గ్యాస్ట్రిక్, గైనకాలజీ విభాగాలకు సంబంధించిన ప్రసిద్ధమైన వైద్యులు విచ్చేసి పరీక్ష నిర్వహించి సలహాలు, సూచనలు, ఉచితంగా మందులు అందించారు. ఇందులో భాగంగా డైరెక్టర్ అమరేంద్ర కుమార్ వచ్చిన వైద్య బృందంతో చర్చించి ఆర్‌జియుకెటి క్లినిక్‌లో స్థాపించాల్సిన మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా విద్యార్థినులు తమ ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరంలో క్యాంపస్‌లోని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ సంబంధించి దాదాపుగా ఒక వెయ్యి మంది వరకు ఈ శిబిరంలో సేవలు ఉపయోగించుకున్నారు. ఈ శిబిరాన్ని ఆర్‌జియుకెటి నూజివీడు డైరెక్టర్ అమరేంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంశీవర్ధన్, సోమకృష్ణ అర్చన, డాక్టర్ పి.మాధురి, డాక్టర్ పి.రవళి, డాక్టర్ మనోజ్, జివికె రావ్, తరుణి, ఆర్‌జియుకెటి నూజివీడు ఎఒ డాక్టర్ లక్ష్మణ్, క్యాంపస్ మెయింటినెన్స్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఒ.శ్రీహరి, పిఆర్ఒ డాక్టర్ రాజేష్, ఛీఫ్ వార్డెన్ డాక్టర్ పివి.లక్ష్మణరావు, హాస్పిటల్ సిబ్బంది, ఫార్మసిస్ట్ విజయబాబు, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల విజయఢంకా

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయఢంకా మోగించారని డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూపులో పి.ఆకాంక్ష 989 మార్కులతో నూజివీడు డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. సిఇసి విభాగంలో పి.వెంకటసుబ్బారావు 965 మార్కులతో డివిజన్ సెకండ్, ఎంపిసి గ్రూపులో ఎం.మేఘన 988 మార్కులు సాధించి డివిజన్ సెకండ్ ర్యాంకర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఎంపిసి ఫస్టియర్ విభాగంలో జి.పూజిత 470 మార్కులకు 465 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచినట్లు తెలిపారు. పి.సమన్విత 464, ఆర్.సాయితేజ 464 మార్కులు వచ్చాయన్నారు. బైపిసి ఫస్టియర్ బి.సాత్విక 427, బి.లక్ష్మీపూజిత 426, ఎంఇసి గ్రూపులో ఎం.దీవెనకుమార్ 500 మార్కులకు 469, సిఇసి గ్రూపులో ఎస్‌డి హిమామ్ హుస్సేన్ 500 మార్కులకు 453 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 400 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 95 మంది, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 900 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 90 మంది ఉన్నట్లు వివరించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, కళాశాల ప్రధానాచార్యులు జి.శ్రీమన్నారాయణ, అధ్యాపక బృందం అభినందించారు.


ఆకాంక్షను అభినందిస్తున్న డైరెక్టర్ రవిబాబు

ఈదర జెడ్‌పి హైస్కూల్ ప్లస్ విద్యార్థుల ఘనత

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఇంటర్ ఫలితాల్లో ఈదర జెడ్‌పి హైస్కూల్ ప్లస్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయదుందుభి మోగించారు. రెండో సంవత్సరం విద్యార్థులు 12 మంది పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణులై నూటికి నూరుశాతం విజయాన్ని సాధించినట్లుగా ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శారద తెలిపారు. బైపిసిలో వీరమల్ల సంజన 968 మార్కులతో ప్రథమ స్థానం, చిట్టిపోతుల వెంకటలక్ష్మి 800 మార్కులతో ద్వితీయ స్థానం, బల్ల దీక్షిత 758 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులను ఎంపిపి గోళ్ల అనూష ఇస్సాక్, గ్రామ సర్పంచి దొండపాటి అనిత ఏసుపాదం, విద్యా కమిటీ ఛైర్మన్ కంచర్ల అంజయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. ఆగిరిపల్లి ఎంవిఎన్, వైవిఎన్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49 మంది ఉత్తీర్ణులై 98 శాతం ఉత్తీర్ణత సాధించగా వీరంకి లావణ్య (971/1000)మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా, స్టేట్ ర్యాంకర్‌గా నిలిచింది. నక్కనబోయిన దివ్య(926/1000) రెండో స్థానంలో నిలువగా, డి.రజనీ కళాశాల (913/1000) మూడో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ కె.యోహాన్ తెలిపారు.

లావణ్య సంజన

కుక్కునూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - కుక్కునూరు

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొత్తం విద్యార్థులు 81 మంది పరీక్షలు రాయగా అందులో 27 మంది ఉత్తీర్ణులయ్యారని, 33 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైందని ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. సెకండియర్ సిఇసి గ్రూపులో ధరణికుమార్ 803 మార్కులతో కాలేజీ ఫస్ట్ అని, బైపిసిలో శ్రీరాగతరణి 794 మార్కులతో కాలేజీ సెకండ్ వచ్చిందని చెప్పారు.

ధరణికుమార్ రాగతరణి

షార్ట్ సర్క్యూట్‌తో అపార్ట్‌మెంట్‌లో మంటలు

ఐదుగురిని రక్షించిన ఫైర్‌సిబ్బంది

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అపార్ట్‌మెంట్‌లో మంటలు చెలరేగాయి. చిక్కుకున్న ఐదుగురిని ఫైర్ సిబ్బంది రక్షించారు. ఈ ఘటన నగరంలోని శాంతినగర్‌లో శనివారం చోటు చేసుకుంది. ఏలూరు జిల్లా డిఎఫ్‌ఒ సిహెచ్.రత్నబాబు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని శాంతినగర్ ఏడో రోడ్డులో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల పక్కనే హిమని అపార్ట్‌మెంట్ ఉంది. ఆ అపార్ట్‌మెంట్ ఫోర్ బి ఫ్లాట్‌లో శనివారం టివి ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ అయ్యి ఒక్కసారిగా చెలరేగిన మంటలు హాలు, బెడ్ రూమ్, కిచెన్లలోకి వ్యాపించాయి. ఆ సమయంలో దట్టమైన పొగ వ్యాపించడంతో ఫోర్ బి అపార్ట్‌మెంట్ ఫ్లాట్ పైన ఉన్న ఫ్లాట్‌లో ఉన్న ఐదుగురు అక్కడే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వెంటనే పొగల్లో చిక్కుకున్న ఐదుగురిని మోసుకుంటూ కింద ఫ్లోర్ సురక్షిత ప్రాంతానికి తరలించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తినష్టం ఉంటుందని, ఫ్లాట్ విలువ రూ.కోటి వరకు ఉంటుందని ఫ్లాట్ యజమాని శ్రీకాంత్ తెలిపారు. ఆస్తి నష్టం సుమారు రూ.పది నుంచి రూ.13 లక్షల వరకు ఉంటుందని డిఎఫ్‌ఒ రత్నబాబు తెలిపారు. సకాలంలో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చిక్కుకున్న వారిని రక్షించడంతో స్థానిక అపార్ట్‌మెంట్ వాసులు ఫైర్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌లో వస్తున్న మంటలు

విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరులోని 28వ డివిజన్ నాని నగర్‌లో విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎంఎల్‌ఎ బడేటి చంటి కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ హాస్పిటల్‌ను అధునాతన పరికరాలతో ప్రారంభించారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా అనుభవం కలిగిన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పిఎస్.సుధాకర్ పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ అప్పిరెడ్డి రాము అన్నారు. మండలంలోని యర్రగుంటపల్లి ప్రభుత్వ హైస్కూల్‌కు కండ్రికగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కీర్తిశేషులు అప్పిరెడ్డి దుర్గారావు జ్ఞాపకార్థం వారి కుమారులు అప్పిరెడ్డి రాము బీరువాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు దయాకర్, కృష్ణంరాజు, కీమ్యా, కోరం రమేష్, పిఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శి చంద్రు రాజేంద్ర, బాణవతు నాగబాబు నాయక్, బాణవతు గోపాల్‌కృష్ణ, పాల్ ఆశ, కృష్ణమూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - టి.నరసాపురం

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సామాజిక కార్యకర్త గుండె పాండురంగ తెలిపారు. మండలంలోని బొర్రంపాలెంలోని ప్రధాన సెంటర్‌లో స్వచ్ఛ సేవా ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పెండ్యాల అభిషేక్ బాబు ఆర్థిక సహాయంతో గ్రామానికి చెందిన యువకులు శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాండు రంగ మాట్లాడుతూ స్వచ్ఛ సేవా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ బాబు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.లో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, పురుషులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

విద్యావికాస్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - ఏలూరు

సత్రంపాడులోని విద్యావికాస్ రెసిడెన్షియల్ కళాశాలలో ఎంపిసి గ్రూపులో బేతిన జ్యోతి, వలమాల భార్గవి 463 మార్కులు, ముత్యాల చిన్మాయి 462, పండురంగ జయశ్రీ 461 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 470 కి 450 మార్కులపైన 20 మంది సాధించారు. బైపిసి గ్రూపుకు చెందిన ముసిబోయిన చంద్రిక 433 మార్కులు, వరుణ్‌నాగేంద్రసాయి 430, లోచర్ల సంజన, హలావత్ అఖిల 422 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను డైరెక్టర్ సూరపనేని కోటేశ్వరరావు అభినందించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఏలూరు, సత్రంపాడులోని విద్యావికాస్ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఎంపిసి గ్రూపుకు చెందిన తమ్మన సాయిలిఖిత 990/ 1000 మార్కులు, పువ్వల తేజవర్ధన్ 984, పొట్లపువ్వు ప్రవీణ్‌కుమార్ 983 సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వెయ్యికి 900 మార్కులు పైన 51 మంది విద్యార్థులు సాధించారు. బైపిసి గ్రూపులో జి.మహిమశాంతి 978 మార్కులు, ఎస్.పార్థసారధి 965, పి.సింధుప్రియ 942 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను డైరెక్టర్ సూరపనేని కోటేశ్వరరావు అభినందించారు.

ఎన్ఆర్ఐ విద్యార్థుల విజయవిహారం

ప్రజాశక్తి - ఏలూరు

ఇంటర్ ఫలితాల్లో ఏలూరు ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఇంటర్ మొదటి, రెండో సంవత్సర ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి అన్ని విభాగాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల సిఇఒ వి.తులసీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఎంపిసి, బైపిసి విభాగాల్లో స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్న ప్రకటించిన జెఇఇ మెయిన్స్‌లో సాధించిన అద్భుత ఫలితాల స్ఫూర్తితో నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కూడా రాష్ట్రస్థాయి అత్యున్నత మార్కులతో పాటు ప్రతి ముగ్గురు విద్యార్థుల్లో ఒకరికి 95 శాతం పైబడి మార్కులు సాధించారని, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 97.84 శాతం పాస్ పర్సంటేజ్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 98.59 శాతం పాస్ పర్సంటేజ్ సాధించారని తెలిపారు. ఎన్ఆర్ఐ కళాశాలల ఛైర్మన్ శ్రీఆలపాటి రవీంద్ర, సెక్రటరీ, కరస్పాండెంట్, రాష్ట్ర శాసనమండలి సభ్యులు శ్రీఆలపాటి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాకక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ వి.కనకరత్నం, ఇ.మురళీకృష్ణ, పివి.సురేష్, కె.ప్రభాకరరావు, ఎస్.సత్యనారాయణ, సిహెచ్.శివకుమార్, కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ కె.మల్లికార్జునరావు, వి.రాట్నాలు, ఎస్.రామాంజనేయులు, జె.నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

శ్రీ శారద విద్యాసంస్థల విజయదుందుభి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని శ్రీ శారద విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో విజయదుందుభి మోగించింది. బైపిసి సెకండియర్‌లో 1000 మార్కులకు 991 మార్కులు సాధించిన కె.దేదీప్య సాయి రాష్ట్రస్థాయి ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. ఇప్పటివరకు బైపిసి గ్రూపులో నూజివీడు పరిసర ప్రాంతాల్లో స్టేట్ ర్యాంకు సాధించడం ఇదే ప్రథమంగా విద్యాసంస్థల ఛైర్మన్ కుప్పాల శంకరరావు తెలిపారు. దేదీప్య సాయికి 991 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బైపిసి సెకండియర్‌లో ఎస్.హేమశ్రీ 981 మార్కులతో నూజివీడు టౌన్ సెకండ్ ర్యాంక్, పి.హరిప్రియ 976 మార్కులతో తృతీయ స్థానం పొందినట్లు తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో బి.కోమలిశ్రీజ 985 మార్కులతో కళాశాల ఫస్ట్ ర్యాంక్, పి.పూర్ణిమ 983 మార్కులతో కళాశాల ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఎన్.వాసవి 978, ఒ.చరిత శ్రీ 978, ఎస్.అఖిల చాముండేశ్వరి 976, ఎస్‌ఒ హస్రి 974, సీనియర్ సిఇసిలో జి.జానకి 950, భారతి 914 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ఎస్.వర్షిత 470 మార్కులకు 465, టి.మౌనిక 465 సాధించి టౌన్ ఫస్ట్ ర్యాంకర్స్ నిలిచినట్లు చెప్పారు. తన్మయి 464, పి.సాహితీ ప్రియాంక 463, బి.మహేశ్వరిబాయ్ 462, పి.సాత్విక 461, యు.గాయత్రి 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో పి.లలిత్యా 440 మార్కులకు 431, ఎస్.హాసిని 428, ఆర్.సిరివల్లి 420, ఆర్.రాజేష్‌శ్రీవల్లి 424, ఎన్.చాతుర్య 423 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ సిఇసి విభాగంలో జి.గౌతమి 500 మార్కులకు 466 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ ర్యాంకర్‌గా, ఎస్‌కె.రిజ్వానా 459 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంకర్స్‌గా నిలిచినట్లు వివరించారు.


దేదీప్య సాయిని అభినందిస్తున్న యాజమన్యం

గురుకుల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి - దెందులూరు

ఇంటర్‌లో ఫలితాల్లో వట్లూరు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరం ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో పి.రామశరణ్య 443/470 మార్కులు సాధించగా, బైపిసిలో పి.లీనా 427/440 మార్కులు సాధించారు. రెండో సంవత్సరం ఎంపిసిలో జె.ఐశ్వర్య 928 మార్కులు సాధించగా బైపిసిలో వి.భాను 941 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో 30 మంది తెలుగులో 99 మార్కులు సాధించగా, ఫిజిక్స్‌లో 23 మంది 60/60 మార్కులు, కెమిస్ట్రీలో 19 మంది 60/60 మార్కులు, బోటనీలో 13 మంది 60/60 మార్కులు, జువాలజీలో నలుగురు విద్యార్థులు 60/60 మార్కులు సాధించారు. వట్లూరు కళాశాల ప్రిన్సిపల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి మార్కులు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

జీలుగుమిల్లి విద్యార్థుల హవా

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవత్సర విద్యార్థులు 48 మంది పరీక్షలు రాయగా 22 మంది పాస్ అవ్వగా 26 మంది ఫెయిల్ అయినట్లు ప్రిన్సిపల్ సతీష్ కుమార్ తెలిపారు. సెకండియర్‌లో 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా తొమ్మిది మంది పాస్ అవ్వగా ముగ్గురు ఫెయిల్ అయినట్లు తెలిపారు. బర్రింకలపాడు గిరిజన గురుకుల జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవత్సరానికి 87 మంది పరీక్షలు రాయగా 33 మంది పాస్ అవ్వగా 54 మంది ఫెయిల్ అయినట్లు ప్రిన్సిపల్ శర్మ తెలిపారు. రెండో సంవత్సరంలో 97 మంది పరీక్షలు రాయగా 61 మంది పాస్ అవ్వగా 36 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు ముగ్గురు పరీక్షలు రాయగా ముగ్గురు పాస్ అయినట్లు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ముగ్గురు పరీక్షలు రాయగా ఇద్దరు పాస్ అయినట్లు ప్రధానోపాధ్యాయులు టి.చంద్రావతి తెలిపారు.

పలు కళాశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చింతలపూడి

హయ గ్రీవా జూనియర్ కాలెజీ విద్యార్థి ఎంవిఆర్ఎల్.స్నేహ ఎంపిసిలో 464/ 470 మార్కులతో స్టేట్ మూడో సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ శివకుమార్ తెలిపారు. ప్రగడవరం హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మారుమూడి రవికుమార్ కుమార్తె మారుమూడి సిరిసంజన 987/1000 మార్కులు సాధించింది. చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో ప్రణవ్య 935/1000 మార్కులు, ఎ.వెన్నెల 928/1000 సాధించారు. గతేడాదితో పోలిస్తే పది శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని ఆ సంస్థ డైరెక్టర్లు సింగిరెడ్డి సత్యనారాయణ, కానూరి నాగేశ్వరరావు, గర్రె శ్రీధర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు 466 మార్కులు సాధించిన పరిటాల ఉషను, బైపిసి విభాగంలో 440 మార్కులకు 433 మార్కులు సాధించిన పి.లాస్యను, సిఇసి విభాగంలో 500 మార్కులకు 483 మార్కులు సాధించిన టి.బిందును డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో ఎస్.సౌజన్య కావ్య, హెన్నాగ్రేస్ 988 మార్కులు, బైపిసి విభాగంలో జి.దివ్య సత్యసరి 989 మార్కులు సాధించారని సంస్థ డైరెక్టర్లు తెలిపారు.

కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఐపిఇ మార్చి 2025 పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలు 60 శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 37 ఉత్తీర్ణత నమోదైందని చెప్పారు. ఇద్దరు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఓఎ గ్రూపులో కాకర్ల అరుణ్‌కుమార్ వెయ్యి మార్కులకు 924 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ప్రథమ సంవత్సరం ఒకేషనల్ ఓఎ గ్రూపులో పెనుకుమాటి మణి 500 మార్కులకు 426 మార్కులు సాధించారని తెలిపారు.

నారాయణపురం ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల సత్తా

ఉంగుటూరు :నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఫస్టియర్ 118 మందికి 71 పాసయ్యారు. సెకండియర్ 62 మందికి 53 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ బైపిసిలో హనుమంతు దుర్గ వెంకటలక్ష్మి 412, దంగి జ్యోతి 454, మానూరి భాను చరణ్ 424, సెకండియర్ బైపిసిలో మిరి యాల హర్షిత 948, సిఇసిలో దొడ్డిగర్ల ప్రశాంతి 947, ఎంఇసిలో హనుమంతు విజయరాజు 940 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరరావు తెలిపారు.

హర్షిత జ్యోతి

వికాస్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - చాట్రాయి

ఇంటర్ ఫలితాలలో వికాస్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 82 శాతం, సెకండియర్ విద్యార్థులు 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపిసిలో వి.నందకిషోర్ 470 మార్కులకు 458, బైపిసిలో పి.భవాని 440 మార్కులకు 397, సిఇసిలో జి.మనోజ్‌కుమార్ 500 మార్కులకు 393 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో వెయ్యి మార్కులకు ఎంపిసిలో ఎం.సాయి కిరణ్ 962 మార్కులు, బైపిసిలో ఎన్.ఉషారాణి 957, సిఇసిలో ఎ.మౌనిక 800 మార్కులు సాధించారు. విద్యార్థులకు కళాశాల ఛైర్మన్ ఎన్.నర్సిరెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామ్మోహన్‌రెడ్డి, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

సాయికిరణ్ ఉషారాణి

పోలవరంలో బాలికలదే హవా

ప్రజాశక్తి - పోలవరం

ఇంటర్ ఫలితాల్లో పోలవరం మండలంలో ఈ ఏడాది కూడా బాలికలదే పైచేయిగా నిలిచింది. ప్రథమ సంవత్సరంలో 55.5 శాతం, ద్వితీయ సంవత్సరం 84.2 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ కె.సజిని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 437/470 మార్కులతో మడకం కీర్తి, ద్వితీయ సంవత్సరం బైపిసిలో 839/1000 మార్కులతో సిహెచ్.వెంకటదుర్గ కాలేజీ టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. గూటాల హైస్కూల్ ప్లస్ ఎంపిసి గ్రూపులో ఎనిమిది మంది విద్యార్థినులకు ఎనిమిది మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ కెవి. రాఘవన్ తెలిపారు. వారిలో మా రుముఖం నాగ సత్యప్రియ 911/ 1000 మార్కు లతో కాలేజీ టాప్‌గా నిలిచారని, 839/1000 మార్కులతో కోలా నాగవి నూత్న రెండో స్థానం, 818/1000 మార్కులతో సారిక లక్ష్మీశ్రీ మూడో స్థానంలో నిలిచారని, ఎంపిసి గ్రూపులో ఐదుగురు విద్యార్థులకు ఒక్క విద్యార్థి మాత్రమే ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

వెంకటదుర్గ కీర్తిశ్రీ

కలిదిండి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - కలిదిండి

స్థానిక అల్లూరి సీతారామరాజు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ హవా కొనసాగించినట్లు ప్రిన్సిపల్ జి.త్రినాథ్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసిలో కె.లిల్లీగ్రేస్ 470 మార్కులకు 448, కె.రూపాతేజస్విని 440, బియేసుప్రియ 440 మార్కులు సాధించగా సిఇసిలో నున్న హరిణి 500 మార్కులకు 380 సాధించిందన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో బోయిన భాను 1000 మార్కులకు 950, సిఇసిలో 826 మార్కులతో కమతం స్నేహలత అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ త్రినాథ్, కళాశాల సిబ్బంది అభినందించారు.


విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

కోరుకొల్లు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని కోరుకొల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ ఎం.పేర్రాజు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఎంపిసిలో సిహెచ్.మేఘన 470 మార్కులకు 368, బి.దివ్య 349 సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో సిహెచ్.రామ సాయికొండ 1000 మార్కులకు 885, ఎస్.అలేఖ్య 730 మార్కులు సాధిం చారన్నారు. సిఇసి, హెచ్ఇసి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉత్తమ ఫలితాల సాధనకు సహకరించిన కళాశాల సిబ్బందిని ప్రిన్సిపల్ ఎం.పేర్రాజు అభినందించారు.

సిహెచ్.మేఘన రామసాయికొండ

CHANGE OF NAME

I, **MALLADI NIKHITHA ARCHANA** W/o. Marubariki Satish, D.No. 10-4-22A, Mattam Street, Salipeta, Narasapuram-534 275, W.G.Dt., A.P. I have changed my name from **MARUBARIKI NIKHITHA ARCHANA** (Old name) to **MALLADI NIKHITHA ARCHANA** (New name) hence forth I am being called **MALLADI NIKHITHA ARCHANA** W/o. Marubariki Satish for all purposes

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, పెనుమంట్ర గ్రామానికి చెందిన తుంగా బాలకృష్ణ, తండ్రి : సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. ఇంటి దగ్గర నుండి పెనుమంట్ర సెంటర్ కు వచ్చేటప్పటికి నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. పాస్‌పోర్ట్ నెంబర్ : **N8208461** గల పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

తుంగా బాలకృష్ణ
తండ్రి : సత్యనారాయణ
డోర్ నెంబర్ : 5-52,
శివాలయం వీధి,
పెనుమంట్ర మండలం, ప॥గో॥జిల్లా
సెల్ నెం: 77298 11789

చాట్రాయిలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - చాట్రాయి

మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని పునర్నిర్మాణం చేసి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు సాంస్కృతిక సిఇఒ రేగుళ్ల మల్లికార్జునరావు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చదివిన డిగ్రీలు ప్రపంచంలో ఎవరూ చదవలేదని, భారతదేశంలో ఆయనకు పెట్టిన విగ్రహాలు ఏ వ్యక్తికి పెట్టలేదని చెప్పారు. ఎపి హైకోర్టు అడ్వకేట్ పాలేటి మహేష్ మాట్లాడారు. తొలుత అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామంలో తీన్మార్‌తో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేశిరెడ్డి రాఘవరెడ్డి, మందపాటి బసవారెడ్డి, నూజివీడు నియోజకవర్గంలోని దళిత నేతలు, చాట్రాయి మండల అంబేద్కర్ యూత్ సభ్యులు బుర్రి రమేష్, రాజేష్, మోహన్‌రావు, జై.రాజు, నక్క రాము, ధారా రాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 9వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S. No.387 / 2020
Between:
వానపల్లి సత్య దుర్గాప్రసాద్ వగైరాలు ...వాదులు
మరియు
1) వానపల్లి శ్రీనివాసరావు
2) గనిశెట్టి అమ్మాజీ
3) పొన్నూరు పద్మావతమ్మ
4) గనిశెట్టి V.V.K.N.H.కుమార్ ...ప్రతివాదులు
To: D4:- గనిశెట్టి V.V.K.N.H.కుమార్
S/o. వీరవెంకట సూర్యనారాయణ, వయస్సు 38 సంలు, ఉద్యోగం
ప్రస్తుత చిరునామా: డో.నెం.1-40/5, శంకర్‌నగర్ కాలనీ, రోడ్ నెం.3, అశోక్‌నగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ - 502307, తెలంగాణ
శాశ్వత చిరునామా: డో.నెం.17-112, తాలిపేట, మొగల్తూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534 281
పై నెంబరు దావాలో 4వ ప్రతివాది ఉన్న మీరు చిరునామాలలో ఎన్నిసార్లు కోర్టు వారిచే సమన్లు నోటీసులు పంపినను అందుకొనక Evade చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ది.22-04-2025 సం॥రం ఉదయం గం॥10.30 ని॥లకు మీరు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై సమాధానము యివ్వనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమునందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
భమిడిపాటి వెంకటరామ శర్మ
అడ్వకేటు, కాకినాడ, సెల్: 9246589838
కె.వి.సూర్యనారాయణ
అడ్వకేటు, రాజమహేంద్రవరం
సెల్: 9441475573
కాకినాడ
ది.08-04-2025

CHANGE OF NAME

I, **TADINADA.MAHALAKSHMI** W/o. Kocherla kota. Gopal, 1st Floor, Plot No.105, Nuna Tavers, Subbaraopeta, D.S.Cheruvu, Tadepalli Gudem, W.G.Dt., A.P. I have changed my name from **TADINADA MAHA LAKSHMI** (Old name) to **TADINADA.MAHALAKSHMI** (New name) hence forth I am being called **TADINADA.MAHALAKSHMI** W/o. Kocherla kota. Gopal for all purposes

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), నూజివీడు వారి కోర్టులో
ఓ.యస్.నెం. 63/2024
బిట్వీన్:
పోట్రు శివకుమారి ...వాది
మరియు
రాణిమేకల శ్రీమన్నారాయణ ...ప్రతివాది
టూ:- ప్రతివాది
రాణిమేకల శ్రీమన్నారాయణ,
తండ్రి: వెంకటేశు అనే వేంకటేశ్వరరావు,
వయస్సు 65 సం॥, అమ్మవారిగూడెం గ్రామం, ఆగిరిపల్లి మండలం, కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీరు పైన పేర్కొనిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా **ది.09-05-2025వ సం॥రం తేదీన** వున్నది. సదరు **తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము నందు తీర్మానించుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా)
మన్నం రమేష్
నూజివీడు అడ్వకేట్, నూజివీడు
తేది:12-04-2025

IN THE COURT OF THE CIVIL JUDGE; (SENIOR DIVISION) TADEPALLIGUDEM.
O.S.No. 10/2023
Between:
Chilla Varalakshmi ... **plaintiff**
And
Perumalla Venkata Phanidra Kumar ... **Defendant**
To,
Defendant :
1. Perumalla Venkata Phanindra Kumar
S/o. Venkata Vijaya Raghava Rao, Age 45 years, Hindu, Male, Business, D.No.9-76/1, Nethalavari Veedhi,Ganapavaram mandal, West Godavari District, TPG PJCJC - 534198.
Please take notice that the above suit is filed by the plaintiff against the defendant. The matter is posted for the appearance of the above defendant on dt. 22-04-2025 from 10.30 A.M. onwards, on which day you may appear in person or through your advocate and file your objections/pleadings if any. Otherwise, the matter will be adjudicated according to law in your absence.
G.Syama Prasad Mukherjee,
N. Surya Mani,
Tadepalligudem. Advocates,
Date: 09-04-2025 Tadepalligudem.

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 436/2024
బిట్వీన్:
బండి దుర్గా ప్రసాద్ ...వాది
అండ్
1) బండి సత్యనారాయణ
2) బండి రవి ధనకుమార్
3) జద్దు నాగ శ్వేతా షాలిని
4) బండి వెంకట మణికంఠ ...ప్రతివాదులు
వాది తరపున దాఖలు చేసిన ప్రకటన
3వ ప్రతివాది అడ్రస్సు : జద్దు నాగ శ్వేతా షాలిని, భర్త: జయ జయ రామ భూషణం, వయస్సు: 36 సం.లు, కె/ఆఫ్: జద్దు త్రిమూర్తులు, గుంపర్రు మెయిన్ రోడ్, గుంపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
పై నెంబరు దావాలో 3వ ప్రతివాది హాజరునకు వాది కోర్టు ద్వారా దావా సమన్లు ఎన్నిసార్లు కట్టిననూ 3వ ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు సదరు 3వ ప్రతివాదికి పై దావాలో హాజరు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చినందున పై నెంబరు దావాలోని 3వ ప్రతివాదికి ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం **ది.12-05-2025వ సం॥రం తేదినకు** వాయిదా వేయబడినది. సదరు దావా **ది.12-05-2025వ సం॥రం తేది ఉదయం గం. 10-30 ని॥ల నుండి** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెల్పుకొనవలసినదిగా యీ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. అట్లు 3వ ప్రతివాది హాజరు కాని యెడల మీ పరోక్షమందు యీ దావా తీర్మానం కాబడగలదని యిందుమూలముగా తెలియపరచడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యు.బి. వెంకన్న, ఎమ్.ఏ., బి.యల్,
భీమవరం అడ్వకేట్, రాయలం,
తేది:11-04-2025 భీమవరం
సెల్: 90324 85408